సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలి

ఎమ్మెల్యే కొడాలి నాని

నందివాడ: రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) కోరారు. మండలంలోని తుమ్మలపల్లి, వెన్ననపూడి, వీఆర్ పురం, నందివాడ గ్రామాల్లో కొడాలి నాని గడప గడపకు నిర్వహించే ప్రచారం మంగళవారం 41వ రోజుకు చేరుకుంది. ప్రచారంలో గ్రామగ్రామాన గజమాలలతో ప్రజలు, పార్టీ నాయకులు కొడాలి నానికి స్వాగతం పలికారు. ప్రజలకు అభివాదాలు చేస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్న నానికి ఆయా గ్రామాల్లో మహిళలు మంగళ హారతులు పట్టారు. అనంతరం ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో పూజలు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ మంచి చేసే వారందరికీ ప్రజల గుండెల్లో ఎప్పటికీ చోటు ఉంటుందన్నారు. సీఎం జగన్ ఎన్నో అభివృద్ధి పనులు చేసి, విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. ఈ ఎన్నికలు రాబోయే ఐదేళ్ల భవిష్యత్తును, పథకాల కొనసాగింపును నిర్ణయించే ఎన్నికలన్నారు. సీఎం జగన్‌కు ఓటు వేస్తే పథకాలు కొనసాగుతాయని, చంద్రబాబుకు వేస్తే పథకాలు ముగిసిపోతాయన్నారు. 58నెలలు పాలించిన సీఎం జగన్ పేరు చెబితే ఎన్నో పథకాలు గుర్తుకు వస్తాయన్నారు. 14ఏళ్ల సీఎంగా ఉన్న చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే పథకం ఒక్కటైనా ఉందా అని ప్రశ్నించారు.



ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న కొడాలి నాని

ప్రజలందరూ మరోసారి వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల ఆదాం, జెడ్పీటీసీ సభ్యురాలు కందుల నాగదుర్గాకుమారి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, నాయకులు నగుళ్ల సత్యనారాయణ, కొండపల్లి కుమార్‌రెడ్డి, రంగారెడ్డి, గూడపాటి వెంకటేశ్వరరావు, రామ్మోహన రెడ్డి, జ్యోష్నదేవి, వాసు, జాల్లి, బాబు, జి.వెంకట రెడ్డి, అరుణకుమారి, ఏడుకొండలు, జయరాజు, పాండురంగారావు, సాలోమాను, కందుల నాగరాజు, తోట నాగరాజు, బేతపూడి నవరత్నరాజు, చంద్రశేఖర్, చింతాడ నాగూర్, కల్యాణ్, రాజేష్, శివ, దేవరాజు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కొడాలి నానిని ఆశీర్వదిస్తున్న వృద్ధురాలు

పథకాలు కొనసాగేందుకు ఫ్యాను గుర్తుకే ఓటు

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

ఉరుటూరు(పామర్రు): సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతిఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటేయాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని ఉరుటూరు, రాపర్ల, జమీదగ్గుమిల్లి, పోలవరం, ఉండ్రపూడి, నిభానుపూడి, నిమ్మకూరు, జుఝవరం, కొండిపర్రు, రిమ్మనపూడి తదితర గ్రామాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా రోడ్డు షోలు నిర్వహించి ప్రజలకు అభివాదం చేశారు. రోడ్ షోలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రజలు అడుగడుగునా నీరాజనం పట్టారు. పలువురు పూలమాలలేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సకల జనుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. సీఎం జగన్ చేపట్టిన సంక్షేమ పథకాలు దేశంలోని పలు రాష్ట్రాలకు ఆదర్శనీయం అయ్యాయన్నారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్‌రావుకు ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ జెడ్పీటీసీ సభ్యురాలు స్వరూపరాణి, వైస్ ఎంపీపీలు అరేపల్లి శ్రీనివాసరావు, రమాదేవి, ఎంపీటీసీ సభ్యులు టీ శ్రీనివాసరావు, వెంకటేశ్వరమ్మ, పీ రత్నకుమారి, కె నాగ మల్లేశ్వరరావు, మహేష్, పలు గ్రామాల సర్పంచ్‌లు ముప్పిడి శ్రీనవత, కె.చంద్రశేఖర్‌రావు, మట్టా శ్రీలక్ష్మి, నాయకులు వెంకటేశ్వరరావు, పీ రాజు, ముప్పిడి సురేష్‌రెడ్డి, ఈశ్వరకుమార్, ఎన్.సాంబిరెడ్డి, ఎన్ సింహాచలం, కృష్ణారెడ్డి, అప్పిరెడ్డి , సుబ్రమణ్యం, శ్రీహరి పాల్గొన్నారు.



ఉరుటూరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న, కైలే అనిల్‌కుమార్

క్లుప్తంగా

అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి



కైకలూరు: విప్లవ వీరుడు, మన్యం ప్రజల ఆరాధ్య దైవం అల్లూరి సీతారామరాజు శత వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. క్షత్రియ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్ద సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పరిషత్ అధ్యక్షుడు పేరిచర్ల రామరాజు మాట్లాడుతూ సీతారామరాజు స్వాతంత్ర్యమ సంగ్రామంలో చేసిన త్యాగాన్ని ప్రతిఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. సెక్రటరీ ఆర్‌వీఎస్ సూర్యనారాయణరాజు, ట్రెజరర్ పీవీ నరసింహారాజు, ప్రముఖ వైద్యుడు పుల్లేశ్వరరావు, వాకర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ఐటీఐ ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోండి

గుడివాడ టౌన్ : గుడివాడ కె.వి.ఆర్ ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ ఎల్.గారీమణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 8, 10 తరగతి పాసైన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఈ నెల 9, 10 తేదీల్లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 08674-295953, 85559 52320లో సంప్రదించాలని పేర్కొన్నారు.

సుబ్బారాయుడికి అభిషేకాలు

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లోని సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో మంగళవారం అభిషేకాలు నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని పుట్టలో పాలుపోసి అభిషేకాలు చేయించుకున్నారు. సహాయ కమిషనర్ నేల సంధ్య, సిబ్బంది పర్యవేక్షించారు.

సీఎం జగన్‌కు మళ్లీ పట్టం కట్టాలి



మండవల్లి: దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా రూపొందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మళ్లీ పట్టం కట్టాలని జయమంగళ వెంకటరమణ కోరారు. మండలంలోని కొవ్వాడలంకలో ఎమ్మెల్సీ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి కోరారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు సయ్యపురాజు గుర్రాజు, సర్పంచ్ జయమంగళ తిరుపతి వెంకన్న, ఘంటసాల రంగారావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, ఘంటసాల దుర్గాప్రసాద్, ఖాదర్‌బాషా, మాజీ సర్పంచ్ బలే నాగరాజు, దాసరి అబ్రహాం లింకన్, సైదు తిరుమల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

గన్నవరం: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జేసీ గీతాంజలిశర్మ పర్యవేక్షణలో మంగళవారం ఉదయం కట్టుదిట్టమైన భద్రత మధ్య పోస్టల్ బ్యాలెట్ల ఓటింగ్ ప్రారంభమైంది. సాయంత్రం వరకు జరిగిన ఓటింగ్‌లో 209 మంది ఉద్యోగులు, సిబ్బంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆర్వో, రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో పోస్టల్ బ్యాలెట్ బాక్స్‌లకు సీల్ వేసి భద్రపరిచారు. గత నాలుగు రోజులుగా జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ల ఓటింగ్‌లో మొత్తం 1,477 మందికిగాను 1,313 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారని ఆర్వో తెలిపారు. మిగిలిన ఉద్యోగులు, సిబ్బంది బుధవారం సాయంత్రంలోపు పోస్టల్ బ్యాలెట్లను వినియోగించుకోవాలని సూచించారు. ఇతర జిల్లాల్లో ఎన్నికల డ్యూటీలు పడిన ఉద్యోగులు 164 మంది పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించాలని ఆర్వోను కోరారు. వీరి విజ్ఞప్తిపై స్పందించిన గీతాంజలిశర్మ సంబంధిత ఉద్యోగుల వివరాలను తమకు అందజేయాలని సూచించారు. సంబంధిత జిల్లాల ఆర్వోలతో మాట్లాడి వివరణ తీసుకున్న తర్వాత పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఉంగుటూరు తహసీల్దారు జేవీ సుబ్బారావు, డిప్యూటీ తహసీల్దార్లు షఫీ కుమార్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్న టీడీపీ

గుడివాడ టౌన్: ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరకుండా టీడీపీ అడ్డుకుంటోందని వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.హనుమంతరావు అన్నారు. ఆయన స్థానిక వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. పేదల సంక్షేమం, విద్యాభివృద్ధి, ప్రజల ఆరోగ్యం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని గతంలోనే అమలు చేసిన పథకాలపై సైతం టీడీపీ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో నిలుపుదల చేసిందన్నారు. ఇది చాలా దుర్మార్గం అని పేర్కొన్నారు. పేదల శ్రేయస్సు సంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కొనలేక ప్రతిపక్షాలు చేస్తున్న నీచమైన కార్యక్రమాలు ప్రజలు గుర్తించాలన్నారు. అదేవిధంగా స్థానిక టీడీపీ అభ్యర్థి ఓటర్ల వివరాలు తెలియజేసే ఎన్నికల స్లిప్పులను పార్టీ సింబల్ పెట్టి ముద్రించి పంపుతున్నారని, అది ఎన్నికల నిబంధనకు విరుద్ధం అన్నారు. దీనిపై అధికారులు స్పందించాలని పేదల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని కమిషన్ ఇచ్చిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని హనుమంతరావు డిమాండ్ చేశారు.



విలేకరులతో మాట్లాడుతున్న హనుమంతరావు

ఎమ్మెల్యే డీఎన్నార్‌కు పరామర్శ



కైకలూరు: అస్వస్థతతో ఇటీవల విజయవాడ ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి తిరిగి వచ్చిన ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)ను మంగళవారం పలువురు పరామర్శించారు. కైకలూరులో ఎమ్మెల్యే ఇంటి వద్దకు నియోజకవర్గం నాలుగు మండలాల నుంచి పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు ఆయనను పరామర్శించేందుకు వచ్చారు. ఆరోగ్యం పూర్తి స్థాయిలో కుదుటపడి ప్రజాక్షేత్రానికి తిరిగి రావాలని కోరారు. పలువురు పాస్టర్లు డీఎన్నార్ క్షేమం కోరి ప్రార్థనలు చేశారు. తనకు ధైర్యం చెప్పడానికి వచ్చిన కార్యకర్తలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు.

వైఎస్సార్ సీపీని మళ్లీ ఆశీర్వదించాలి

మొవ్వపాలెం(మొవ్వ): మహిళా సాధికారకు ప్రాధాన్యం ఇస్తూ మహిళల ఆర్థిక, విద్యాభ్యున్నతికి కృషి చేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సతీమణి కైలా హేమలీనా కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మొవ్వ మండలం మొవ్వపాలెంలో గడప గడప ప్రచారాన్ని నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుల పై వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కైలా అనిల్‌కుమార్, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్‌రావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్, ఎంపీటీసీ సభ్యుడు సమ్మెట ఆంజనేయులు, సర్పంచ్ చలమలశెట్టి శివకుమారి పాల్గొన్నారు.

పెనమకూరులో ఇంటింటి ప్రచారం



తోట్లవల్లూరు: పెనమకూరులో వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం చేశారు. పామర్రు ఎమ్మెల్యే అభ్యర్థి కై లే అనిల్‌కుమార్, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్‌రావు విజయాన్ని కోరుతూ గ్రామ సర్పంచ్ నందేటి గంగాభవాని, ఎంపీటీసీ సభ్యుడు మధుబాబు, నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ ఆరేపల్లి వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బోలెం శ్రీనివాసరావు, నాయకులు యరగాని శివశంకర్, మత్తే విజయనాగరాజు, మోటూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి



మండవల్లి మండలం లింగాలలో ప్రచారం చేస్తున్న దూలం స్వాతి



కోరుకొల్లులో ఓట్లు అభ్యర్థిస్తున్న, శ్రీఅనుపమ

మండవల్లి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే డీఎన్నార్ చిన్న కోడలు దూలం స్వాతి మండలంలోని లింగాలలో మంగళవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్‌కు ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఎంపీటీసీ సభ్యుడు కమదన నాయనబాబు, సొసైటీ అధ్యక్షుడు గరికపాటి రామ్మోహన రావు, ఆలయ చైర్మన్ గాజులపాటి యశోధనరావు, బొమ్మిశెట్టి శేషు, బాషా, లక్ష్మణస్వామి పాల్గొన్నారు.

కలిదిండిలో..

కలిదిండి: ప్రజా ప్రభుత్వాన్ని మరోసారి స్వాగతించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పెద్ద కోడలు శ్రీఅనుపమ కోరారు. కోరుకొల్లు సచివాలయ పరిధిలో పార్టీ నాయకులతో కలిసి మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శ్రీఅనుపమ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ ఎన్నికల్లో ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్‌యాదవ్, కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి దూలం నాగేశ్వరరావుకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

స్థానికులకే పట్టం కట్టాలి

ముదినేపల్లి రూరల్ : నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే స్థానిక నాయకులకే రానున్న ఎన్నికల్లో పట్టం కట్టాలని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కోడలు దూలం స్వాతి, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ అన్నారు. మండలంలోని పెదపాలపర్రులో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా వైఎస్సార్ సీపీ తరఫున ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. పిలిస్తే పలికే, అందుబాటులో ఉండే వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు దూలం నాగేశ్వరరావు, కారుమూరి సునీల్ కుమార్ యాదవ్‌ను గెలిపిస్తేనే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రచారంలో హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాధ, పార్టీ నాయకులు మోట్రు ఏసుబాబు, కోమటి విష్ణు వర్ధన్,గంటా కోటేశ్వరరావు, పేర్ని పృథ్వీ పాల్గొన్నారు.

ప్రచార పర్వంలో ముస్లిం యువత ముందంజ

కై కలూరు: ఎన్నికల ప్రచార పర్వంలో కై కలూరు ముస్లిం యువత ముందంజలో ఉంది. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ కై కలూరులో రోజు ముస్లిం కుటుంబాలు, పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. మంగళవారం పలువురు నాయకులు మాట్లాడుతూ ముస్లిం కుటుంబాల సంక్షేమానికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నా లుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో అనేక ము స్లిం కుటుంబాలకు ఉపాధి లభించిందన్నారు. ఆయన తనయుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ముస్లింలు ఎప్పుడు అండగా ఉంటారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి రఫీ, వార్డు సభ్యులు గాలిబ్ బాబు, నాయ కులు అమీన్, నాజర్, నౌషద్, అక్రం పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి మద్దతుగా నాయీ బ్రాహ్మణుల ప్రచారం

కూచిపూడి(మొవ్వ): దేశ చరిత్రలో నాయీబ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించి, అక్కున చేర్చుకున్న ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని నాయీ బ్రాహ్మణ సంఘ నాయకుడు ప్రోలెర్ల వేణుబాబు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని నాయీ బ్రాహ్మణ సంఘ నాయకులతో కలిసి ఆయన మొవ్వ మండల పరిధిలోని కూచిపూడి, పెదపూడి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానంతో పాటు 1,150 దేవస్థానాల్లోని పాలక మండలిలో నాయీ బ్రాహ్మణులకు స్థానం కచ్చితంగా ఉండాలనే ఆర్డినెన్స్ తీసుకొచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసేందుకు తామంతా కంకణం కట్టుకున్నట్లు వెల్లడించారు. రామున్న ఎన్నికల రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తు పై వేసి జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు మామిళ్లపల్లి సుబ్రమణ్యం, బి.దుర్గాప్రసాద్, పావులూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కూచిపూడిలో వైఎస్సార్ సీపీకి మద్దతుగా ప్రచారం చేస్తున్న నాయీ బ్రాహ్మణ సంఘ నేతలు

బాల్యం నుంచే విలువలపై అవగాహన కల్పించాలి

పామర్రు: పిల్లలకు బాల్యం నుంచే సనాతన ధర్మం, మానవత, నైతిక విలువలు గురించి అవగాహన పెంపొందిస్తే మంచి పౌరులుగా ఎదిగి ఉత్తమ సమాజ నిర్మాణం ఏర్పడుతుందని ఉమ్మడి కృష్ణా జిల్లాల ఆర్ఎస్ఎస్ ప్రచార ప్రముఖ్ కొరిసిపాటి శ్యాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సమరసత తూర్పు కృష్ణాజిల్లా వార్షికోత్సవాన్ని మంగళవారం స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ బాల్యం నుంచి సత్ ప్రవర్తన కోసం సమరసత సంస్థ చేపట్టిన బాల వికాస తరగతులు దోహద పడతాయన్నారు. విద్యార్థులకు మార్కులు కాదు ప్రధానమని, రిమార్కులు లేని జీవితం కావాలన్నారు. అప్పుడే సన్మార్గులుగా ఎదుగుతారన్నారు. సమరసత కృష్ణాజిల్లా ప్రచారక్ ఆళ్ల జయశంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మానవత రీజియన్ చైర్మన్ పీఎంఎస్ ప్రసాద్, రీజియన్ పూర్వచైర్మన్ చంద్రశేఖర్, బాల వికాస్ జిల్లా ఉపాధ్యాయకన్వీనర్ ముక్కామల అంజయ్య, సమరసత ప్రతినిధులు తులసి కృష్ణ, భవాని, పాండు,రంగారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్ఎస్ఎస్ ప్రచార ప్రముఖ్ శ్యాంప్రసాద్‌రెడ్డి

గాలివాన బీభత్సం

గుడివాడ టౌన్: పట్టణంలో మంగళవారం ఊహించని రీతిలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. వాతావరణం ఒక్కసారిగా చల్లబడి, గాలులు వీచాయి. దీంతో పలు ప్రాంతాల్లో చెట్లు విరిగిపడటంతో పాటు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. స్థానిక రైల్వే స్టేషన్ రోడ్‌లో ట్రాన్స్‌ఫారమ్‌తో సహా విరిగి రోడ్డుకు అడ్డుగా పడటంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. సుమారు రెండు గంటలపాటు వర్షం, విపరీతమైన గాలులతో పట్టణ ప్రజలు ఆందోళన చెందారు. షాపుల ముందు కటౌట్‌లు, హోర్డింగ్స్, రేకులు విరిగి రోడ్లపై పడిపోయాయి.

పామర్రులో..

పామర్రు: పామర్రులో మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రారంభమైంది. క్రమంగా వర్షం పెద్దదిగా మారింది. దీంతో పల్లపుప్రాంతాలు జలమయంగా మారాయి. స్థానిక బట్లకొట్టు బజారు, గఫార్‌సెంటర్, శివాలయం బజారు ప్రాంతాలు వర్షపు నీటితో నిండిపోయాయి. ఈదురు గాలులకు రోడ్డుకు అడ్డంగా తాడి చెట్టు పడటంతో స్థానికులు దానిని తొలగించారు. దుకాణాలపై ఉన్న రేకులు గాలులకు లేచి పోయి దూరంగా పడ్డాయి. కొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలు వంగిపోయాయి. వెంటనే స్పందించిన విద్యుత్‌శాఖ అధికారులు ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలుపుదల చేశారు. విద్యుత్ తీగలపై పడిన అంతరాలను తొలగించి విద్యుత్‌ను సరఫరా చేశారు.

ఈదురు గాలులకు నేలకొరిగిన తాటి చెట్లు

మోపిదేవి: మండలంలో ఈదురు గాలులకు చెట్లు నేలకొరిగాయి. మంగళవారం సాయంత్రం వీచిన గాలులకు మోపిదేవి జాతీయ రహదారి పక్కనే తాటి చెట్టు విద్యుత్ మెయిన్ వైర్లపై పడటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పెద్ద ప్రమాదం తప్పింది. దీంతో రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తీగలపై పడిన తాటిచెట్టును పక్కకు తొలగించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.



గుడివాడలో విరిగిపడిన చెట్టు కొమ్మ



మోపిదేవి జాతీయ రహదారిలో విద్యుత్ మెయిన్ వైర్లపై పడిన తాటి చెట్టు

ముగిసిన బ్రహ్మోత్సవాలు

గణపేశ్వరం(నాగాయలంక): మండలంలోని గణపేశ్వరంలో అత్యంత ప్రాచీన చారిత్రిక ప్రసిద్ధిగల దుర్గా-గణేశ్వరస్వామి, పార్వతీ-సంగమేశ్వరస్వామి ఆలయాల్లో మూడు రోజుల పాటు జరిగిన కల్యాణ బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా ముగిశాయి. సోమవారం రాత్రి ఆలయ అర్చకులు వి.వి.ఎన్ సాయిశర్మ, సత్యనారాయణశాస్త్రి బ్రహ్మత్వంలో దుర్గా-గణేశ్వరస్వామి, పార్వతీ-సంగమేశ్వరస్వామి వార్ల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మండల శ్రీరామచంద్ర మూర్తి (రాంబాబు) తనయుడు మండల వెంకటస్వామి నాయుడు, ప్రత్యూష దంపతులు పీటలపై కూర్చుని కల్యాణం పూజలు జరిపారు. కల్యాణ వేడుకకు ముందు జగజ్యోతి, ఎదుర్కోలు వేడుక సంప్రదాయ రీతిలో కోలాహలంగా జరిపారు. మంగళవారం ఉదయం గణపేశ్వరస్వామికి మహాస్నాన పూర్వక ఏకాదశ వారాభిషేకములు, రుద్రహోమం, పూర్ణాహుతి, కొట్నాలు, వసంతోత్సవం జరిగాయి. అనంతరం రథోత్సవం, ధ్వజారోహణ, ద్వాదశ ప్రదక్షిణలతో కల్యాణోత్సవాలకు స్వస్తి పలికారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నసంతర్పణ జరిగింది. గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



కల్యాణానికి ముందు జరిగిన సంప్రదాయిక ఎదుర్కోలు

పోస్టల్ బ్యాలెట్‌కు నేటితో ఆఖరు

పెడన: కేంద్ర ఎన్నికల సంఘం వంద శాతం ఓట్లు పోలింగ్ జరగానే సంకల్పంతో తీసుకున్న చర్యల్లో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ శాఖల వారికి ప్రత్యేక అవకాశం కల్పించి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అవకాశం కల్పించింది. దీంతో పెడన నియోజకవర్గంలో మంగళవారం వరకు 1,261 మంది ఉద్యోగులు, ఎస్ఎస్ఎస్, ఎన్‌సీసీ వలంటీర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. బుధవారంతో ఈ పోస్టల్ బ్యాలెట్‌కు తుది గడువు విధించారు. మంగళవారం 133 మంది ఓటు హక్కు వినియోగించుకోగా వీరిలో 50 మంది కొత్తగా ఫారం-12 దరఖాస్తు చేసుకుని ఓటు హక్కు వినియోగించారు. బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోదలచిన వారు ఫారం-12 తీసుకుని దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఎన్నికల అధికారి వెంకటరమణ సూచించారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

హనుమాన్‌జంక్షన్‌రూరల్: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ప్రతి పౌరుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని హనుమాన్‌జంక్షన్ సీఐ అల్లు నవీన్ నరసింహమూర్తి అన్నారు. ఎంపవరింగ్ యూత్ ఫర్ డెమోక్రటిక్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ రూపొందించిన ప్రచార పోస్టర్లను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఎన్నికల్లో ప్రలోభాలకు తలొగ్గకుండా దేశ ప్రగతి కోసం ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల్లో కుల, మత, ప్రాంతీయ తత్వాలకు ప్రజలు గురికాకుండా చైతన్య వంతులను చేసేందుకు, యువతను రాజకీయంగా ప్రోత్సహించేందుకు ఎంపవరింగ్ యూత్ ఫర్ డెమోక్రటిక్ ఇండియా సంస్థ చేస్తున్న కృషిని సీఐ అభినందించారు. ఆ సంస్థ ప్రతినిధి మజ్జి బాబు అనిల్‌కుమార్ పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐ నరసింహమూర్తి